విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 20 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో
# ఉద్యోగ అవకాశాలపై ముందడుగు



తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలపై ముందడుగు. టోక్యోలో అధికారిక పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సమక్షంలో, టీ ఈ ఆర్ ఎన్( టీ జి యూ కే టెక్నాలజీస్ ) , రాజ్ గ్రూప్ సంస్థలతో ఈ ఒప్పందాలపై టుమాకామ్ అధికారికంగా సంతకాలు చేసింది.ఈ ఒప్పందాల ద్వారా జపాన్‌లో పెరుగుతున్న ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ నుండి నైపుణ్యం గల యువతిని నియమించేందుకు వీలవుతుంది. ఒప్పందాల ప్రకారం రాబోయే 1–2 సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగాల అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. వాటిలో.. హెల్త్‌కేర్ (కేర్‌గివింగ్) – 200 ఉద్యోగాలు.. ఇంజినీరింగ్ (ఆటోమొబైల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఐటీ) – 100 ఉద్యోగాలు.. హాస్పిటాలిటీ – 100 ఉద్యోగాలు.. కన్స్ట్రక్షన్ (సివిల్, బిల్డింగ్, మెంటెనెన్స్ తదితరాలు) – 100 ఉద్యోగాలు ఉన్నాయి.టీ ఈ ఆర్ ఎన్ గ్రూప్ టోక్యోలోని షినాగావా ప్రాంతంలో కార్యాలయంతో, సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్ , స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్ విభాగాల్లో నైపుణ్యాల కోసం ప్రపంచ వ్యాప్తంగా నిపుణులను నియమిస్తుంది.రాజ్ గ్రూప్ ఇప్పటికే జపాన్‌లో ప్రముఖ నర్సింగ్ కార్పొరేషన్ అయిన టసుకుయ్ కార్పొరేషన్ తో భాగస్వామ్యంగా కేర్‌గివింగ్ రంగంలో టుమాకామ్ తో పని చేస్తోంది. తాజా ఒప్పందంతో ఇది ఆరోగ్య రంగా తో పాటు ఇతర రంగాలకు కూడా విస్తరించనుంది.ఈ ఒప్పందాలు టెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను అందించడంలో కీలక మైలురాయిగా నిలవనున్నాయి. ఇది టెలంగాణను ప్రపంచ నైపుణ్య ఉన్నత కేంద్రంగా మారుస్తూ, యువతకు విజయవంతమైన భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటుంది.

## మనస్థాపంతో తండ్రి ఆత్మహత్య
# సిద్దిపేట జిల్లాలో విషాదం





సిద్దిపేట జిల్లాలో కూతురి ఎంగేజ్‌మెంట్ జరగాల్సిన రోజే తండ్రి చనిపోయిన విషయం వెలుగుచూడడం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే... సిద్దిపేట జిల్లా తున్కిఖల్సా గ్రామానికి చెందిన కొడగళ్ల అంజయ్య, స్వరూప దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.కూలీ పనిచేసుకుంటూ జీవించే వీరు నాలుగేండ్ల కింద రూ. 5 లక్షలు అప్పు చేసి పెద్ద కూతురి పెండ్లి చేశారు. ప్రస్తుతం చిన్నకూతురికి వివాహం నిశ్చయం కావడంతో శుక్రవారం ఎంగేజ్‌మెంట్ జరగాల్సి ఉంది. ఈ క్రమంలో ఖర్చులకు కావాల్సిన డబ్బుల కోసం అప్పు తీసుకునేందుకు ప్రయత్నించాడు. కానీ ఎక్కడా సర్దుబాటు కాలేదు. ఎంగేజ్‌మెంట్‌కు గ్రామస్తులను ఆహ్వానించడంతో పాటు, ఎవరినైనా డబ్బులు అడిగి తీసుకొస్తానని చెప్పి గురువారం సాయంత్రం బయటకు వెళ్లాడు. రాత్రి పొద్దుపోయినా తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. శుక్రవారం ఉదయం గ్రామంలో రైతు వేదిక వద్ద చెట్టుకు ఉరి వేసుకున్న అంజయ్యను గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# వరంగల్ జిల్లాలో కానిస్టేబుల్ ఆత్మహత్య




వరంగల్ జిల్లాలో చీరతో ఉరివేసుకుని లేడి కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడటం చర్చకు దారితీసింది.వరంగల్ జిల్లా కాజీపేట దర్గా ప్రాంతంలో ఘటన . అర్చన అనే మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడింది. 2022 లో వివాహం జరిగి కొద్దిరోజులకే విడాకులు అయినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటినుంచి మానసికవేదనకు గురవుతూ జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. కానిస్టేబుల్ అర్చన కొద్దిరోజులుగా డ్యూటీకి సెలవు పెట్టి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతోంది.పెండ్లి సంబంధాలు కుదరడం లేదని మనస్తాపంతో జనగామ జిల్లా కొడకండ్ల మండలం నీలిబండ తండాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గుగులోతు లీల (26) సూసైడ్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘటన తర్వాత శనివారం అర్చన అనే మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకుంది. మహిళా కానిస్టేబుళ్ల వరుస ఆత్మహత్యలతో పోలీసువర్గాలను ఆందోళనకు గురి చేస్తోంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ కాజేసిన వ్యవహారంలో ప్రైవేట్
# హాస్పిటల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం కొరడా




తెలంగాణలో పేషెంట్లకు చికిత్స చేయకుండానే, చేసినట్టుగా నకిలీ బిల్లులు సృష్టించి సీఎం రిలీఫ్ ఫండ్ కాజేసిన వ్యవహారంలో ప్రైవేట్ హాస్పిటల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝులిపించింది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం ఎనిమిది జిల్లాల్లోని 28 ఆస్పత్రుల రిజిస్ట్రేషన్లు, పర్మిషన్లు రద్దు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ నుంచి ఆయా జిల్లాల డీఎంహెచ్‌వోలకు ఆదేశాలు అందాయి. రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ, కరీంనగర్, పెద్దపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన పలు ఆస్పత్రులు ఈ లిస్ట్‌లో ఉన్నాయి. ఉన్నతాధికారుల ఆర్డర్ల ప్రకారం ఆయా జిల్లాల్లోనూ ఆఫీసర్లు చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ కొన్ని జిల్లాల్లో సదరు ఆస్పత్రులు యథావిధిగా నడుస్తున్నాయి, పేషెంట్లను చేర్చుకుంటూ ట్రీట్‌మెంట్ చేస్తున్నాయి.అసలు జరిగిందిదీ..!సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసున్న కొందరు పేషెంట్ల బిల్లులపై అనుమానం రావడంతో 2023 సెప్టెంబర్‌లో సెక్రటేరియెట్ ఉద్యోగులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ప్రైవేట్ హాస్పిటల్స్‌కు సంబంధించి ఉన్నతాధికారుల నుంచి ఇటీవల వచ్చిన ఆదేశాల అమల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారుల అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో స్కామ్‌కు పాల్పడిన 10 ఆస్పత్రుల అనుమతులను రద్దు చేస్తున్నట్టుగా ప్రకటించినా, అవి మాత్రం యథావిధిగానే నడుస్తున్నాయి. ఈ విషయంపై ఖమ్మం డీఎంహెచ్‌వో కళావతిబాయి వివరణ కోరగా ఆస్పత్రుల పర్మిషన్ రద్దు చేయడంతో పాటు సీజ్ చేస్తున్నట్టుగా ఆదేశాలిచ్చిన మాట వాస్తవమేనన్నారు. ఇంకా ఆస్పత్రులను నడిపిస్తుండడంపై వారికి నోటీసులు ఇస్తామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ జిల్లాలో ఆస్పత్రిని బ్లాలిస్ట్‌లో పెట్టి, నోటీసులు ఇచ్చామని అక్కడి అధికారులు చెప్పారు.పర్మిషన్లు రద్దు అయిన హాస్పిటల్స్...ఆస్పత్రి పేరు జిల్లా... హిరణ్య హాస్పిటల్, మీర్‌పేట రంగారెడ్డి,జనని హాస్పిటల్,మాదన్నపేట మెయిన్‌రోడ్ హైదరాబాద్,డెల్టా హాస్పిటల్, హస్తినాపురం రంగారెడ్డి,శ్రీరక్ష హాస్పిటల్, బీఎన్ రెడ్డి నగర్ హైదరాబాద్,ఎంఎంఎస్ హాస్పిటల్, ఎల్బీనగర్ హైదరాబాద్,నవీన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,మిర్యాలగూడ నల్గొండ,అమ్మ హాస్పిటల్, నల్గొండ నల్గొండ,మహేశ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,మిర్యాలగూడ నల్గొండ,సప్తగిరి హాస్పిటల్, జమ్మికుంట కరీంనగర్,శ్రీసాయి జనరల్ హాస్పిటల్ పెద్దపల్లి,అరుణ శ్రీ హాస్పిటల్, ఐఎస్ సదన్ హైదరాబాద్,శ్రీకృష్ణ హాస్పిటల్,సైదాబాద్ హైదరాబాద్,ఏడీఆర్ఎం హాస్పిటల్, రామంతాపూర్ హైదరాబాద్,ఎంఎంవీ ఇందిర హాస్పిటల్, కొత్తపేట రంగారెడ్డి,శ్రీసాయి తిరుమల హాస్పిటల్,బైరామల్‌గూడ హైదరాబాద్,రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ హన్మకొండశ్రీ సంజీవని హాస్పిటల్ మహబూబాబాద్,గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం,శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం,డాక్టర్ జేఆర్ ప్రసాద్ హాస్పిటల్ ఖమ్మం,శ్రీవినాయక హాస్పిటల్ ఖమ్మం,శ్రీ సాయి హాస్పిటల్ ఖమ్మం,వైష్ణవి హాస్పిటల్ ఖమ్మం,సుజాత హాస్పిటల్ ఖమ్మం,సిద్ధార్థ హాస్పిటల్ మహబూబాబాద్,న్యూ అమృత హాస్పిటల్ ఖమ్మం,ఆరెంజ్ హాస్పిటల్ ఖమ్మం,మేఘశ్రీ హాస్పిటల్ ఖమ్మం పేర్లు ఉన్నాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## భావోద్వానికి లోనైన బిఆర్ఎస్ పార్టీ
# ముఖ్య నేత హరీష్ రావు



బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేత హరీష్ రావు భావోద్వానికి లోనై కంటతడి పెట్టారు.అవును మీరు విన్నది నిజమే. వివరాల్లోకి వెళితే.. ఇవాళ సిద్దిపేట లో 'విద్యార్థులు భద్రంగా ఉండాలి– భవిష్యత్తులో ఎదగాలి' అనే అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిలో కూడా పాల్గొన్నారు.ఈ క్రమంలోనే ఓ విద్యార్థిని హరీశ్ రావుతో మాట్లాడుతూ.. తన తండ్రి చిన్నప్పుడే చనిపోయాడని.. తనకు నాన్న ప్రేమ ఏంటో తెలియదంటూ బోరున విలపించింది. ఆ మాటలు విన్న హరీశ్ రావు విద్యార్థినిని అక్కున చేర్చుకుని చిన్నపిల్లాడిలా కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం సదరు విద్యార్థినిని వేదికపై తన పక్కనే కూర్చోబెట్టుకుని ఓదార్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారంతా ఆ ఉద్విగ్న క్షణాలు చూసి ఒక్కసారిగా ఎమోషనల్ అయ్యారు.

### నేటి మంచిమాట

నువ్వు పనిచేసే దగ్గర
ఎవరికో బానిసలా కాకుండా
నువ్వే యజమానిలా పనిచెయ్యి
నిర్విరామంగా పనిచెయ్యి
నువ్వే బాధ్యత తీసుకో
అది నిజంగా నిన్ను
యజమానిని చేస్తుంది!

## గాన లహరి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**-ముంబై పర్యటనలో ప్రభుత్వ విప్...**

**వేములవాడ , ఏప్రిల్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
మహారాష్ట్ర ముంబై పర్యటనలో ఉన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వయంకృషి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంబై లోని ప్రభదేవి ప్రాంతంలోని రవీంద్ర నాట్య మందిర్ లో ఏర్పాటు చేసిన పల్లె పాటలు గాన లహరి కార్యక్రమంలో ప్రముఖ బాలీవుడ్ కమెడియన్ జానీ లివర్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న,సింగర్ మధు ప్రియ తో కలసి పాల్గొన్నారు, వారిని స్వయం కృషి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## అంగన్వాడీ సెంటర్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 19 (మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా 28 వార్డ్ లో రామాటాకీస్ 4 మరియు రామా టాకీస్ 3 మధుర బస్తి 1 మధుర బస్తి 2 సెంటర్లలో గర్భిణీలకు శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు గోల్డెన్ డేస్ థౌసండ్ డేస్ గురించి తల్లులకు మరియు గర్భిణీలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ ప్రోగ్రాం కి సూపర్వైజర్ వెంకటరమణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎల్ కళావతి. రాజేశ్వరి. ప్రవీణ. ప్రతిభ. ఆయాలు. నాగమణి. గంగ. మరియు ఆశా వర్కర్ కృప బస్తీలోనిపెద్దలుగర్భిణిబాలంతలు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పాల్గొనడం జరిగింది.

## జాట్ సినిమాలో నటించిన పర్లపల్లి జలంధర్ ను సన్మానించిన




**-పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్...**

**కొడిమ్యాల: ఏప్రిల్ 19 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
జగిత్యాల జిల్లా కొడిమ్యాలకు చెందిన పర్లపల్లి జలంధర్ జాట్ సినిమాలో రైతు పాత్రలో నటించి చాలా ప్రతిభ కనబరిచినందుకు శనివారం రోజున పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, అసోసియేట్ డైరెక్టర్ బొజ్జ పవన్ మహేష్, నాయకులు శ్రీనివాస్, మహేష్,స్వామి, అబ్దుల్ సుకుర్, రాజు,మల్లేశం, శ్రీనివాస్, తిరుపతి, రమేష్, అరవింద్,తదితర నాయకులు ఉన్నారు.

### ఈ నెల 27న వరంగల్ కు చీమలదండులా గులాబీదండు

## కదిలి వచ్చి బి ఆర్ ఎస్ సత్తా చాటుదాం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 19 (మన వార్తా ప్రతినిధి)**
కెసిఆర్ నాయకత్వంలో కొత్తగూడెం నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుకున్నాం 15 నెలల కాలంలోనే కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడింది వరంగల్ సభ కనీవినీ ఎరుగని రీతిలో దేశంలోనే ఎక్కడ జరగని.విధంగా జరగనుంది.అంచనాలకు మించి ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతారు.27న తెలంగాణ రాష్ట్రం మొత్తం గులాబీమయంఎన్నికల సమయంలో హామీలు వాగ్దానాలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని హామీలను తుంగలో తొక్కింది.కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలు కొంతకాలానికి వ్యతిరేకత ఏర్పడింది రానున్న కాలంలో బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజలుబ్రహ్మరథంపట్టనున్నారు 27న జరిగే వరంగల్ సభ భవిష్యత్తు కాలానికి ప్రణాళిక కానుంది ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య.సుజాతనగర్ మండలం బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రెడ్డెం తులసి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి లౌడియా సత్యనారాయణ సుజాతనగర్ మండలం రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు పెద్దమల్ల నరేంద్ర ప్రసాద్ శివాలయం మాజీ చైర్మన్ అన్నపురెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ బి ఆర్ఎస్ మహిళా నాయకురాలు నిర్మల పాషా శేషాద్రి వినోద్ వేములపల్లి సత్యనారాయణ చెల్లి రవి గారు చిట్లూరి సుధీర్ కుమార్ మామిడాల సాంబశివరావు గొలుసు నరసింహారావు వరుసు ఉపేంద్ర గరిక నారాయణరావు అలవాల కార్తిక్ ఉప్పనపల్లి ప్రసాద్ అన్నమయ్య గాజుల కృష్ణ చంద్రగిరి నరేంద్ర భానోత్ సురేష్ గుగులోతు రవి చింతల యాలాద్రి బానోత్ బాలాజీ మాసిన శ్రీకాంత్ కత్తి బాలకృష్ణ గూగుల్ సత్యనారాయణ రవి లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ చిట్టి బాబు సీతారాములు శ్రీరామ్ చిట్టి బాబు వీరబాబు శంకర్ నరసింహారావు.

## ఆశ్రమ విద్యార్థులకు నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన ఆసిఫాబాద్ కళ బృందం



**జైనూర్ ఏప్రిల్ 19 ( మన వార్త ),** సిర్పూర్ యు పోలీస్ స్టేషన్ పరిధి లోని కోహినూర్ గ్రామం లోని ఆశ్రమ పాఠశాల నందు ఈ రోజు ఆసిఫాబాద్ జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ యు ఎస్.ఐ రామకృష్ణ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస రావ్ ఐపీఎస్ గారి ఆదేశానుసారం, ఆడిషనల్ ఎస్పీ శ్రీ ప్రభాకర రావు గారి పర్యవేక్షణ లో ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించటం జరిగిందని తెలిపారు.పోలీస్ డిపార్ట్మెంట్ ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుందో, జిల్లాలో ఏ స్థాయి అధికారులు ఉంటారనే తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు, సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి , గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత,



సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా కాగజ్ నగర్ షీ టీమ్ నెంబర్ 8712670565 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ యూ ఎస్. ఐ రామకృష్ణ, స్కూల్ ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు, కళ బృందం సభ్యులు రాంచందర్, రోహిత్,చంద్రశేఖర్, శ్రీనివాస్, సంఘవి,రజిత తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ యూ ఎస్. ఐ రామకృష్ణ, స్కూల్ ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు, కళ బృందం సభ్యులు రాంచందర్, రోహిత్,చంద్రశేఖర్, శ్రీనివాస్, సంఘవి,రజిత తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా శ్రీ పార్వతీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ



**వేములవాడ , ఏప్రిల్ 19 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. వారికి ఆలయంలో అర్చకులు స్వస్తితో స్వాగతం పలికి దర్శనానంతరం అద్దాల మండపంలో ఆలయ ఈవో కె.వినోద్ శేష వస్త్రాలు మరియు ప్రసాదం అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఎస్పీ స్వామి వారికి ప్రీతి పాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చేగుంట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 19**
చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి 54 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, చేగుంట బైపాస్ రోడ్డు వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికి అక్కడినుండి గాంధీ చౌరస్తా వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు, స్థానిక మెదక్ చౌరస్తా వద్ద ఆయనకు గజమాలతో సన్మానం చేసి పటాకులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన%శీ% పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు, స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి గౌడ్, శ్రీకాంత్, తో పాటు మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ పరంజ్యోతి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు, పేదలకు పులిహోర పాకెట్లతోపాటు వాటర్ బాటిళ్లను అందజేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చేరుకు శ్రీనివాస్ రెడ్డి 54 జన్మదినోత్సవం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిందని, ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కల్పిస్తూ ముందు ముందు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, వాసవి క్లబ్ జిల్లా చైర్మన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆయిత పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, వెంగళరావు, జూకంటి రాజా గౌడ్, మండల మహిళా నాయకురాలు లక్ష్మి,యువజన కాంగ్రెస్ నాయకులు సాయికుమార్ గౌడ్, శ్రీకాంత్, రాంపూర్ శ్రీనివాస్, భాస్కర్, స్టాలిన్ నర్సింలు, మొజామిల్, తదితరులు పాల్గొన్నారు,

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజానర్సింగ రావు



**కొడిమ్యాల: ఏప్రిల్ 19 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండలం లోని సూరంపేట్ గ్రామం లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ రాజా నర్సింగారావు, వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు నారాయణ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు అల్లేశ్వరి గణేష్ చారి చొక్కాల నాగార్జున గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఏసుక్రీస్తు బోధనలు

**-ఏసు ప్రభువు పుట్టుక ప్రపంచ శాంతికి దోహదం..**
**-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి..**

**గజ్వేల్ ఏప్రిల్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మానవాళి మనుగడకు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గజ్వేల్ ఇందిరా పార్కు చౌరస్తా నుండి ప్రజ్ఞాపూర్ వరకు ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు పుట్టుక లక్ష్యం మానవుడిని పాపాల నుండి విముక్తి చేయడం, సర్వ మానవుల పాపాలను తనపై వేసుకొని సిలువతో మృతి చెంది ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. ఏసుక్రీస్తులోని సేవా భావం, నిష్కల్మషత్వం, త్యాగనిరతి, ప్రేమానురాగం, క్షమించే తత్వం మానవాళికి మార్గదర్శకంగా నిలిచినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా ఏసుక్రీస్తు విశ్వవ్యాప్తం పొంది, సార్వభౌమత్వ స్థానం పొందినట్లు చెప్పారు. అయితే సృష్టికి మూలమైన ఏసు ప్రభువు తన పునరుత్థానం ద్వారా కొత్త సృష్టికి మూలంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. కాగా పాప ప్రక్షాళన కోసం దేవుని బిడ్డగా జన్మించిన ప్రభువు తన జీవితాన్ని త్యాగం చేయగా, ఏసుక్రీస్తు జన్మించిన బెత్లెహేమ్, జెరూసలాం పవిత్ర స్థలంగా రూపుదిద్దుకున్నట్లు చెప్పారు. అయితే క్రీస్తుపై నమ్మకం ఉంచడం ద్వారా నిత్య జీవనంలో నిత్య ఆనందం పొందవచ్చని ప్రజల నమ్మకం, భావనగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రూబెన్, బాపురెడ్డి, ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా నేత సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నేతలు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చెయ్యడానికి కాంగ్రెస్ కృషి



**–దావోదర రాజనర్సింహ...**

**జహీరాబాద్, ఏప్రిల్ 19 (మన వార్తా)**: పేద మహిళలను కోటీశ్వరులు చెయ్యడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దావోదర రాజనరసింహ అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం పిచెర్యాగడి గ్రామంలో జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కర్ తో కలిసి వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ వర్షపు నీటిని సమర్థవంతంగా ఉపాయోగించికోవడానికి మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఈ కార్యక్రమం దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం కొరకు ప్రభుత్వం సుమారు 10 కోట్ల పై చిలుకు డబ్బును ఖర్చు చేస్తుందని అన్నారు. వాటర్ షెడ్ ల ద్వారా గ్రామాల్లో భూగర్భ జలాల పెరిగి సాగు విస్తీర్ణం పెరుగుతుందని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చెయ్యడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుందని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం లో ఇచ్చే సబ్సిడీ లోన్లలో మహిళలకు 25 శాతం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం పీచర్యాగడి గ్రామ మహిళా సంఘాలకు 1. 56 కోట్ల రూపాయల చెక్కును మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, ఎస్ఐ సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి, సిడిసి ఛైర్మన్ ముభీన్, నాయకులు తన్వీర్, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## గజ్వేల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నిరసన




**గజ్వేల్ ఏప్రిల్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు శనివారం గజ్వేల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం వల్ల ప్రజలకు ఇబ్బందులు జరిగే ప్రమాదం ఉన్నదని, అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా దస్తావేజు లేఖరులుగా పనిచేస్తూ తమ ఉనికిని చాటుకున్న వారికి ఉనికిని కోలిపోయే ప్రమాదం ఉన్నదని దీనివల్ల వారి కుటుంబాల తో పాటు తమ వద్ద పనిచేస్తున్న సిబ్బంది కుటుంబాలు కూడా రోడ్డున పడే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియ రిజిస్టర్ కార్యాలయ కు మాత్రమే ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ తహసిల్దార్ కార్యాలయం బదిలీ కావడంతో దస్తావేజులేఖలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వ్యవసాయేతర భూములను సైతం స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తే దస్తావేజు లేఖర్ల ఉనికిని కోల్పోయి తమ కుటుంబాలతో పాటు తమ వద్ద పని చేసే సిబ్బంది కుటుంబాలు కూడా రోడ్డున పడే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం రోజున గజ్వేల్ పట్టణ కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో ఫ్లకార్డ్ తో నిరసన వ్యక్తం చేశారు. స్లాట్ బుకింగ్ వద్దు పాత పద్ధతి ముద్దు అని నినాదంతో నిరసన వ్యక్తం చేసి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ హమీద్, ఉపాధ్యక్షులు ధనుష్. కుమార్, ప్రధాన కార్యదర్శి మసూద్, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, ఒకే సలహాదారులు మల్లేశం, నరేందర్ తో పాటు కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ , శ్రీనివాస్ గౌడ్, గోపాల్, ఇమ్రాన్, కృష్ణ, మాధవ రావ్, భాను ప్రసాద్, సాజిద్, స్వామి, నర్సింలు, శివ సతీష్, నరేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు JNTUH కళాశాలలో నిరవధిక సమ్మె



**కొడిమ్యాల: ఏప్రిల్ 19 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అసోసియేషన్ పిలుపు మేరకు ఈరోజు అనగా 19-04-2025 నుండి అన్ని విశ్వవిద్యాలయాల్లో సమ్మె ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా కొండగట్టు జేఎన్టీయూహెచ్ కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉదయం 11 గంటలకు దీక్షా శిబిరంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధ్యాపకుల డిమాండ్ అయిన రెగ్యులరైజేషన్ను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వానికి వినూత్న రీతిలో ఎండలో గొడుగులతో ప్రదర్శన నిర్వహించి ఎండ నుండి గొడుగు ఎలాగైతే రక్షణ కల్పిస్తుందో అలా గొడుగు లాంటి రెగ్యులరైజేషన్ చేసి వాళ్ల జీవితాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అంజన్న దర్శనం...సకల పాప వినాశనం



**మన వార్త. ఏప్రిల్ 19(మల్యాల ప్రతినిధి. కుందారపు రమేష్)**
కోరిన కోర్కెలు తీర్చే కొండగట్టు అంజన్నను దర్శించుకుంటే సకల పాపాలు పోయి సంతోషంగా ఉంటామనీ భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో నేడు శనివారాన్ని పురస్కరించుకొని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అనేకమంది భక్తులు స్వామి వారికీ తలనీలాలను సమర్పించి, కోనేటిలో పుణ్యస్నానమాచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులతో ఆలయ పరిసరాలన్ని కిటకిటలాడాయి. నేడు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మా భూములు మాకే కావాలి అని ఎంపీని కోరిన భూ బాధితులు



**రామాయంపేట(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 19**
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో బైపాస్ రోడ్డు బాధితులతో మెదక్ ఎంపీ రఘునందన్ రావు రామాయంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జాతీయ రహదారి పట్టణం మీదుగా పోవడం వల్ల బైపాస్ రోడ్డు ఏర్పడుతుందని ఈ బైపాస్ రోడ్డు 3డి నోటిఫికేషన్ జరిగిందని రైతులు సహకరించాలని కోరారు అనంతరం రైతులు మాట్లాడుతూ మా భూములు మాకే కావాలి మేము బైపాస్ రోడ్డుకు భూముల ఇవ్వమని తేల్చి చెప్పారు ఈ కార్యక్రమంలో మెదక్ మెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ గౌడ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, రామాయంపేట తహసీల్దార్ రజిని కుమారి ,భూ బాధితులు ఎర్రం నాగరాజు ,దోమకొండ యాదగిరి, దోమకొండ రాములు, మోత్కు అశోక్, కాముని శంకరయ్య పట్టణ భూభాధితులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల్లారా తస్మాత్ జాగ్రత్త..



**గంభీరావుపేట ఏప్రిల్ 19 మన వార్త ప్రతినిధి**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు ఇటీవల మండల కేంద్రంలోని మహిళ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం వద్ద మొదలైన బిఆర్ఎస్ కాంగ్రెస్ ల వద్ద వార్ ఇంకా కొనసాగుతుంది నిన్నటి రోజున బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను మండల అధ్యక్షులు హమీద్ తీవ్రంగా ఖండించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాలలో విమర్శలు చేసుకోవడం సహజం కానీ పత్రికా సమావేశాలలో మాట్లాడేటప్పుడు ఎలా మాట్లాడాలో బిఆర్ఎస్ నాయకులు నేర్చుకోవాలి రైతుల కోసం మంచి కార్యక్రమాన్ని తీసుకుని కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవం చేస్తుండగా కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకొని కేటీఆర్ దృష్టిలో పడి మెప్పు పొందడానికి అక్కడ విధ్వంసాన్ని సృష్టించారు దుర్భాషలతో దూషిస్తూ కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడ్డారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నేను జెండాను భుజాలపై వేసుకొని కాంగ్రెస్ పార్టీని మండలంలో బ్రతికించడానికి కాంగ్రెస్ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాను మీరు ప్రభుత్వంలో ఉండి నాపై ఏన్ని కేసులు పెట్టిన మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ పార్టీకి పనిచేశాను ఒక పార్టీలో ఉంటూ ఇంకో పార్టీకి వంక పాడడం మీకే చెల్లుతుంది ఆనాడు దొరల పాలన నడిచింది కానీ ఇప్పుడు ప్రజాపాలన నడుస్తుంది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హమీద్. రాజ్ వీర్. బీసీ సెల్ మండల అధ్యక్షులు రాజు గౌడ్. ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి. ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్. బీసీ యువ నాయకులు రాజశేఖర్. సీనియర్ నాయకులు నుస్రతుల్లా హుస్సేన్. డాక్టర్ రాజులు. పి వెంకటి.బి రాజు గౌడ్. నాంపల్లి. లచ్చయ్య. ఎల్లారెడ్డి. నర్సింలు. రాఘవేంద్రారెడ్డి. కే లక్ష్మణ్. బాలయ్య. భాస్కర్. గణేష్. యాదుల్ల. బాబు. తాజుద్దీన్. రాజ్ కుమార్. ప్రసాద్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం అధ్యాపకుల న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వండి



**హనుమకొండ ఏప్రిల్ 19(మనవార్త ప్రతినిధి)**: ఉద్యోగ భద్రత కోసం పార్ట్ టైం అధ్యాపకులు చేస్తున్న న్యాయపోరాటానికి మద్దతు ఇవ్వాలని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు వివిధ వర్గాలకి, సంఘాలకి విజ్ఞప్తి చేసినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పార్ట్ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను డిమాండ్ లను చలో సెక్రటేరియట్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేల్ తో ఉద్యోగ భద్రత కల్పించాలని అధ్యాపక నియామకాలలో పార్ట్ టైం అధ్యాపకులకి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని జీవో నెంబర్. 21లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని పరిగణలోకి తీసుకొని జీవో మార్గదర్శకాలను కూడా మార్చాలని డిమాండ్ చేసినారు.పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల సాధనకి ఇతర అధ్యాపక సంఘాలు,విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు,ప్రజా ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించిన తర్వాతే, ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతే ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేసినారు.పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల మద్దతును ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు.పార్ట్ టైం అధ్యాపకుల డిమాండ్ ల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుండి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవోజినాయక్ అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ రాజన్న,డాక్టర్ సురేష్, డాక్టర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పశువులు గొర్రెలు మేకలు మృత్యువాత



**–సంబంధించిన అధికారులతో మాట్లాడిన ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య...**

**–రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందించాలి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన బీర్ల అయిలయ్య శనివారం రోజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అకాల వర్షం వల్ల రేణికుంటా చల్లురు గ్రామంలో పిడుగు పాటుకు గుర్రై పాడి పశువులు , గొర్రెలు , మేకలు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి చనిపోయిన వాటి వివరాలు..పంచనామ నిర్వహించి రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందించాలని తెలపడం జరిగిదన్నారు. ప్రభుత్వం సహాయంతో పాటు బీర్ల ఫౌండేషన్ సహాయంతో ఇద్దరు రైతులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు అందిచమన్నారు. అదేవిధంగా నష్ట పోయిన వరి పంటలు , మామిడి తోటలకు నష్ట పరిహారం వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడటం జరిగిందన్నారు. రాజపేట మండలంలో మల్లయి చెరువు కాలువ పనులకు , తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తాగు సాగు నీరుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. పండిన పంటను వెంటనే కొనుగోలు చేసి మూడు రోజుల్లనే రైతు ఖాతాలలో డబ్బులు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బందులు పడవద్దన్నారు. బేగం పేట , రేణికుంటా గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం దృష్టికి రాగానే వెంటనే పోలీస్ , రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని , ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. మన ఇసుకను మనమే కాపాడుకోవాలని , ఏదైనా ఇంటికి సంబంధించి అవసరం ఉంటే రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకొని ఇసుకను ఉపయోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ

**-స్వర్ణగిరీశున్కి నిత్య కళ్యాణ మహోత్సవం...**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హోమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## శిశు మరణంపై నిజ నిర్ధారణ కమిటీ సమావేశం



**ములుగు ఏప్రిల్ 19 మనవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం జిల్లా ప్రధాన ఆస్పత్రి ములుగు యందు సంభవించిన శిశు మరణం పై జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ఆధ్వర్యంలో నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తన ఛాంబర్ లో శిశు మరణంపై ఏర్పాటు చేసిన నిర్ధారణ కమిటీ శిశు మరణంకు గల కారణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించి , బిల్లా ప్రవళిక భర్త చందు గ్రామము బండారుపల్లి గర్భిణీ స్త్రీ, జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటి నుండి డెలివరీ అయ్యేంతవరకు వివరాలు ఉన్న రిపోర్టును పరిశీలించడం జరిగినది. నిర్ధారణ కమిటీతో చర్చించడం జరిగినది. నిర్ధారణ కమిటీ పరిశీలన పూర్తి నివేదిక ను జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్ధారణ కమిటీ సభ్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్. జగదీశ్వర్, ఆ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సుధాకర్ మత్తు డాక్టర్ .భారతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. రణధీర్ డా. శ్రీకాంత్, డి డబ్ల్యు ఓ శిరీష, ములుగు వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకుపతి, డాక్టర్. నాగనిష్ గణేష్ నిర్ధారణ కమిటీ పాల్గొన్నారు.

## ఈనెల 21న ప్రజావాణి కార్యక్రమం రద్దు..



**-నేడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి అవగాహన సదస్సులు గ్రామాలలో చేపడుతున్న కారణంగా ఈ నెల 21వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని శనివారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , కలెక్టరేట్ కు ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలుపడం జరిగింది.

## డివైడర్ కి ఢీకొని ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు



**-పరిస్థితి విషమం వరంగల్ కు తరలింపు..**

**హుజురాబాద్,ఏప్రిల్ 19( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం తోకలపల్లి గ్రామంలో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కు డీ కొట్టడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన దండుగూడెం హరిచరణ్(18), గంద్రకోట రాజశేఖర్ (19) యమహా ఆర్ వన్ పై ఇద్దరు యువకులు అతివేగంగా వెళ్లి స్పీడు కంట్రోల్ కాక రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ను డీ కొట్టి కింద పడడంతో ఇద్దరికీ తలలు పగిలి, కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఇద్దరిని హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో చేర్పించి ప్రథమ చికిత్స అనంతరం వారి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.



# గులాబీ జాతరకు సిద్ధమవుతున్న ఏర్పాటు



**-భారీగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు...**

**-ట్రాఫిక్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు...**

**-ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులున్నారు...**

ఈ నెల 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రివర్యులు జగదీష్ రెడ్డి మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలాదిమంది రాబోవు ఈ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నరు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు భోగస్ హమిలుగా మారిపోయాయని అన్నారు రోజురోజుకు ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం నమ్మకం లేకుండా పోయిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ గా హాజరై సక్సెస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభ కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు సభకు సంబంధించి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు 10 లక్షల వాటర్ బాటిల్ 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ పో రెడ్డి రవీందర్ రెడ్డి కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ ఈర కమలాకర్ వేముల సమ్మయ్య మదన్ మోహన్ రావు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ బాబురావు నవీన్ రావ్ వంగ సతీష్ డుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ రాజేశ్వరరావు శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ భగవాన్ గౌడ్ డెంగు రమేష్ తక్కలపల్లి వినయ్ రావు బొంకురి కార్తీక్ ,అడ్డూరి నవీన్, అడ్డూరి అనిల్, మురళి,మహిళా నాయకులు రమ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలుకు చర్యలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజు హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా , ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని , వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం , యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పంట పండిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి నందుకు కలెక్టర్లకు , అదనపు కలెక్టర్ లు , పౌర సరఫరాల అధికారులకు , ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలఅన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు , తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని , దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి , ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ , జిల్లా పంచాయతీ అధికారి సునంద , జిల్లా మార్కెటింగ్ అధికారి సబితా , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు




**ములుగు ఏప్రిల్ 19 మనవార్త**

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు,అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి అప్పలనాయుడు, ఈ ఈ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని తదితరులు పాల్గొన్నారు.

## పెంబర్తి గ్రామం లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల చెక్కులు పంపిణీ చేసిన కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్యే నాగరాజు




**హసన్ పర్తి ఏప్రిల్ 19(మనవార్త ప్రతినిధి):**వర్ధనపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు మరియుజిజిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రజా పాలన-ప్రగతి బాట బూ భారతి చట్టం రైతుల చుట్టం అవగాహన సదస్సు లో బాగంగా శనివారం హనుమకొండ జిల్లా ఖాజీపేట మండలం, మండికొండ ఆర్ఎన్ఆర్ గార్డెన్ లో పెంబర్తి గ్రామ ఇందిరమ్మ ఇండ్లు బెస్మెట్ వరకు నిర్మాణం చేసుకున్న లబ్దిదారులకు సూర రజిత, సూర స్వరూప 1 లక్ష చొప్పున,2 లక్షల చెక్కులు వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీ పింగళి వెంకటరాంనరసింహ రెడ్డి గారు,జిల్లా హౌసింగ్ జిల్లా అధికారి ధరావత్ రవీందర్ నాయక్, డి ఇ సిద్దార్థ నాయక్, ఏఇ నరేందర్,ఇందిరమ్మ కమిటి సభ్యులు శ్రీమతి జోరుక పూల,తాళ్లపెల్లి రమా రమేష్, తాళ్లపెల్లి గోపాల్, కోయ్యడ సునిల్,సౌరం సుధాకర్,పంచాయతీ కార్యదర్శి పరకాల హేమలత, కారోబార్ చాతల్ల సదానందం, మాజీ యూత్ అధ్యక్షులు సౌరం చరణ్,యాదగిరి పాల్గొన్నారు

## నార్సింగ్ మండల కేంద్రంలో ఘనంగా సి.ఎస్.ఆర్ జన్మదిన వేడుకలు



**నార్సింగి (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 19**
మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రంలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆయనకు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ టెలికం బోర్డు మెంబర్ రాజేష్, సంపత్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, చెరుకు శ్రీనివాస్ రెడ్డిని స్థానిక నాయకులు కార్యకర్తలు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి 54వ జన్మదినోత్సవం పురస్కరించుకొని సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకొని దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడే విధంగా చూసుకుంటామని, ఆ భగవంతుడు ఆయనకు మరింత శక్తినిచ్చే రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేగా మంత్రిగా పదవులు అనుభవిస్తూ దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచే విధంగా ఆ భగవంతుడు సహకరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, టెలికం బోర్డు మెంబర్ రాజేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, ఎస్టీ సెల్ నాయకులు శంకర్ నాయక్, సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, నర్సింలు, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, కాంగ్రెస్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు బాచి స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలరాజు గౌడ్, రాజేశ్వర్గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## అనంతరావు పల్లి లో ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్ ఏప్రిల్ 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి అన్నరు, శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాత, ఎల్లమ్మ తల్లి, మహంకాళి అమ్మ తల్లి, మత్తడి పోచమ్మ తల్లి, మరియు నాభి శిల ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు, వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ, అందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని అనంతరావుపల్లి గ్రామంలో అత్యంత సుందరంగా గ్రామ దేవతల ఆలయం నిర్మించడం అభినందనీయమని ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు, సకాలంలో వర్షాలు పడి పండిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చి రైతులంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో తీగుల్ తాజా మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు, కప్ప భాస్కర్, దామనమైన మల్లేశం యాదవ్, దావుగారి యాదం, దావుగారి కిషన్ బైరాం రమేష్,దార మల్లేశం ఆత్మ కమిటీ డైరెక్టర్లు, సయ్యద్ బాబా,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు




**హసన్ పర్తి మండలం ఏప్రిల్ 19(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామం లో శనివారం ఉదయం జన వికాసం దాతల సహకారంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది చలివేంద్రం దాతగా ఎండి సలీమా తన భర్త ఎండి యాకూబ్ ఆలీ జ్ఞాపకార్థంగా గ్రామంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి హరిత హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ వారు సీతంపేట గ్రామంలో పలు కార్యక్రమాలు చేస్తూ దాతలను కలిసి వేసవికాలంలో గ్రామస్తులకు గాని, ప్రయాణికులకు గాని, చల్లని మంచినీళ్లు త్రాగించాలనే ఉద్దేశంతో దాతలను మోటివేషన్ చేసి దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా బాగుందన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన ఎండి సలీమాను అభినందించారు అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్కరు తాత గుణాన్ని చాటుకోవాలని మానవసేవే మాధవసేవ 10 మందికి సేవ చేసినప్పుడు దేవుడు మన కుటుంబ సభ్యులకు ఎంతో మేలు చేస్తాడని కనుక ప్రతి ఒక్కరం ఏదో రకంగా సమాజానికి చేసే విధంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస మండల కోఆర్డినేటర్లు అలువాల శోభ, పుల్ల పద్మ, గుర్ర మహేశ్వరి, ఆశా వర్కర్లు నదునూరి రజిత, మంత్రి రమ, గ్రామ పెద్దలు రాజిరెడ్డి, ఆదిరెడ్డి, గ్రామ కారోబార్ రవీందర్, గిన్నారపు రవి, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే కఠిన చర్యలు..



**ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**
**ఇల్లంతకుంట ఏప్రిల్ 19 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన రంగు శ్రీనివాస్ అనే వ్యక్తి అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ఆర్థిక అవసరాలు ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలు వసూలు చేస్తున్నడాన్నా సమాచారం మేరకు నవంబర్ నెలలో తనిఖీలు నిర్వహించగా అతని వద్ద ప్రామిసరీ నోట్స్,డాకుమెంట్స్ లభించిగా అతనిపై కేసు నమోదు చేసి కేసు విచారాణ అనంతరం శనివారం రోజున జిల్లా కలెక్టర్ రంగు శ్రీనివాస్ కు 20,000 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేస్తూ,అట్టి అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని,చట్ట విరుద్ధంగా,అధిక వడ్డీ రేట్లతో ఎవరైనా దౌర్జన్యం చేస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలు ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు స్థానిక పోలీసు స్టేషన్ లో,లేదా డయల్ 100కు పిర్యాదు చేయగలరని తెలిపారు.

## దుబాయిలో స్నేహితుని జ్ఞాపకార్థంతో అన్నదాన కార్యక్రమం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 19(మన వార్తా ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన ఏనుగుల భాస్కర్ అనే అతను దుబాయి లో డ్రైవర్ గా పనిచేస్తూ గత సంవత్సరం ఏప్రిల్ లో దుబాయి లో భారీగా వర్షం కురవడంతో ట్రాఫిక్ లో ఉన్న భాస్కర్ వర్ష బీభత్సానికి భయపడి గుండెపోటుతో మరణించడం జరిగింది అన్నారు.మృతునికి భార్య చంద్రకళ ఇద్దరు పిల్లలు ఉన్నారు.వివరాల్లోకి వెళితే గల్ఫ్ లో భాస్కర్ కొన్ని సంవత్సరాల నుండి జెప్యార్ కంపెనీలో పనిచేసేవాడు అని అందరితో కలిసి ఉంటూ కష్టంలో సుఖంలో పాలుపంచుకున్న స్నేహితుడు ఆకలి మరణం చెందడంతో స్నేహితుని జ్ఞాపకార్థం తోటి ఆయన ఆకలి మరణాన్ని స్నేహితులు జీర్ణించుకోలేకపోయారు. స్నేహితుని జ్ఞాపకార్థంతో శుక్రవారం రోజున దుబాయిలో భాస్కర్ పనిచేసే కంపెనీలోనే మేనేజర్ మహేష్ ఆధ్వర్యంలో ఫుడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనతో కలిసి ఉన్న జ్ఞాపకాలను గుర్తు చెసుకొని కంటతడి పెట్టారు. మిత్రుడు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ మహేష్,సేఫ్టీ ఇంజనీర్ భరత్,రూమ్ మెట్స్ సమీర్,శ్రీనివాస్,మహేందర్,బాధలు,మహేష్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## కీ.శే.ఎనుముల నర్సింహా రెడ్డి రామచంద్రమ్మ జ్ఞాపకార్థం కంటి వైద్య శిబిరం



**ఏప్రిల్ 19 మన వార్తా ప్రతినిధి**
కొండారెడ్డి వల్లిలో ప్రారంభమైన ఉచిత కంటిపొరచికిత్సశిభిరంముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి తో పాటు కలిసి కంటివైద్యశిబిరాన్నిసందర్శించినఐక్యతఫౌండేషన్ చైర్మన్%ు%టాస్కొసిఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.వంగూర్.మండలంకొండారెడ్డిపల్లిగ్రామంలోకీ.శే.ఎనుముల నర్సింహ రెడ్డి%ు%రామచంద్రమల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులుశంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్నఉచిత కంటిపొరచికిత్సశిబిరంఎనుముల కృష్ణారెడ్డి చేతుల మీదుగాప్రారంభమైంది.ఎనుముల కృష్ణా రెడ్డి తో కలిసి శిబిరాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈరోజు నుండి అనగా 19 తారీఖు శనివారం నుండి 26 తారీఖు బుధవారం వరకు కొనసాగనుంది.కంటి శుక్లాల సమస్యఉన్నవారికిఉచితంగాసర్జరీలతో పాటు కంటి అద్దాలు కూడా పంపిణీ చేయబడునని,ఈ సదవకాశాన్నిపరిసరప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలనితెలియజేశారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి ఎనుముల వేమా రెడ్డి,బొజ్జ వెంకట రెడ్డి, ఎనుముల లాల్ రెడ్డి, లాల్ యాదవ్, రాఘవెందర్ యాదవ్,వంశీ, అనిల్ కొండ్రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ పేరుతో మోసగించిన వ్యక్తి అరెస్టు..



**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**
**ఇల్లంతకుంట ఏప్రిల్ (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అమ్ముల అశోక్ వల్లంపట్ల గ్రామానికి చెందిన పెంటల మల్లయ్య కు ఎస్సీ సబ్సిడీ లోన్స్ ఇప్పిస్తా అని మోసం చేశాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా శనివారం రోజున అమ్ముల అశోక్ అనే నిందితుని పట్టుకొని అరెస్టు చేశామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. వివరాల ప్రకారం పెద్దలింగాపూర్ గ్రామస్తుడు అయిన అమ్ముల అశోక్ 2021 లో పిర్యాదు దారుని వద్దకి వెళ్లి ఎవరైనా ఎస్సీ వ్యక్తి పేరు మీద ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎవరైనా ట్రాక్టర్ కొనుగోలు చేస్తే 3,లక్షల,80వేల రూపాయలు సబ్సిడీ ఇప్పిస్తాను అని నీకు బాగా పరిచయం ఉన్న ఎస్సి వ్యక్తి పేరు మీద కమర్షియల్ ట్రాక్టర్ కొనుగోలు చేసుకో నాకు చాలా పరిచయాలు ఉన్నాయని లోన్ సబ్సిడీ ఇప్పిస్తా అని అందుకు 50వేల రూపాయలు ఖర్చు అవుతాయాని చెప్పగా అతని మాటలు నమ్మి పిర్యాధి గ్రామస్థుడైనా రడం పరుశరామ్ అనునతని పేరు మీద ట్రాక్టర్ కొనుగోలు చేపిస్తాను అని రెండు నెలల తరువాత అమ్ముల అశోక్ డిస్టిక్ ఇండస్ట్రీస్ సెంటర్,సిరిసిల్ల పేరు మీద 2లక్షల,8వేల రూపాయల సబ్సిడీ మంజూరు అయినట్టు నకిలీ ప్రొసీడింగ్ కాపీ ఇచ్చాడు. అంతే కాకుండా వంతడుపుల గ్రామానికి చెందిన బోయిని పరుశరామ్ అను అతనికి కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ సబ్సిడీ ఇప్పిస్తాను అని 50,వేలు తీసుకొని నకిలీ ప్రొసీడింగ్ కాపీ ఇవ్వగా,ఈ ప్రొసీడింగ్స్ కాపీలు తీసుకొని కలెక్టరేట్ కి వెళ్లి అధికారులను సంప్రదించగా వారు ఈ ప్రొసీడింగ్స్ కాపీలు వారి ఆఫీస్ నుండి మంజూరు చెయ్యలేదు అని అనగా బాధితులు అశోక్ దగ్గరికి వెళ్లి ఇచ్చిన డబ్బులు అడుగగా తిరిగి ఇవ్వనందున పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి పెద్దలింగాపూర్ గ్రామంలో అతన్ని శనివారం రోజున పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ఎవరైనా ప్రజలను లోన్స్ ఇప్పిస్తామని చెప్పి మోసాలు చేసినట్లుయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం అనికల్వకుర్తిఎమ్మెల్యేకసిరెడ్డినారాయణరెడ్డి




**కల్వకుర్తి. ఏప్రిల్ 19 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని అన్ని సంఘాల పాస్టర్లు నాయకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో యేసు జన్మించారని, అందరిని సమానంగా చూడాలని ప్రేమ, కరుణ, భావాలతో మెలగాలని సేవ తో ఉండాలని చెప్పిన కరుణామయుడు అన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాల్గొన్న, ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా మహబూబ్ గర్ చౌరస్తా, నుంచి ఈ రన్ ఫర్ జీసస్ హైదరాబాద్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, బస్టాండ్ నుంచి ఎంబి చర్చి వరకు చేరుకుంది. పలువురు పాస్టర్లు మాట్లాడుతూ. మానవాళి పాప విమోచనానికి ఏసుక్రీస్తు తన ప్రాణాలను సిలువలో అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా తిరిగి మూడో రోజు ఆదివారం సమాధిలో నుండి లేచిన రోజు ఈస్టర్ గా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లాస్టర్ రెవరెండ్ జేబీ రాజు, పాస్టర్ స్ యోహాను ఆనంద్ కుమార్, యేసయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్హా ఠాగూర్ బాలాజీ , మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి క్రైస్తవ నాయకులు గుమ్మకొండ రాజు, నేరటి రవి, నందు, జ్యోతి ప్రసాద్, శ్రీకాంత్, బొల్లే రాజు, ఏదుల ఆనంద్, చింటూ, ప్రేమ్ ప్రభాకర్, పలు సంఘాల పాస్టర్స్ క్రైస్తవ సోదరి సోదరులకు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 19** చిన్న శంకరంపేట మండలంలోని వెంకటరావుపల్లి, సంగయ్య పల్లి, గ్రామాలలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిసి యశోద ప్రారంభించారు, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని ఆమె రైతులను కోరారు, ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 క్వింటాలకు చెల్లించడం జరుగుతుందని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తేవాలని రైతులకు సూచించారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**కాజీపేట్ మండలం ఏప్రిల్ 19(మనవార్త ప్రతినిధి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట్ దర్గా 48వ డివిజన్ నందు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ పెరమల్ విశ్వనాథన్ ని శాలువాతో సత్కరించి జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో వరంగల్ ఎంపి కడియం కావ్య తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో భాగంగా మహాత్మా గాంధీ బాపూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు డివిజన్ నాయకుల కార్యకర్తలు తదితరులకు పాల్గొన్నారు.

## అదనపు వరకట్నం కేసు నమోదు..

**జమ్మికుంట, ఏప్రిల్ 19( మన వార్త ప్రతినిధి):**
అదనపు కట్నం ఇవ్వాలని వేధింపులకు గురి చేస్తున్నారని మహిళా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం కొత్తపల్లి కి చెందిన కన్నమాల స్వర్ణ లత(29) కు భూపాలపల్లి కి చెందిన కన్నమాల సాయిరాం(30) తో 2023 లో 25 లక్షల వరకట్నం రెండు తులాల బంగారం తోపాటు లాంఛనాలు ప్రకారం వివాహం జరిగింది. వివాహం జరిగిన రెండు నెలల నుండి అదనంగా ఐదు లక్షలు కట్నం కావాలని భర్త సాయిరాం ,అత్త , ఆడపడుతూ, తొటికొడలు వేధింపులకు గురి చేస్తున్నారని,భర్త మద్యం సేవించి కొడుతున్నాడని స్వరణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి...

**-రాజకీయ వ్యూహాలలో పార్టీల నేతలు..**
**-ఎవరికి వారే..రాజకీయల జోరే...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**
కొడితే కొట్టాలిరా సిక్స్ కొట్టాలి.. ఆడితే ఆడాలిరా రఫ్ఫాడాలి.. రాజకీయాల్లో ప్రతి అగ్రనేత ఆలోచన ఇలాగే ఉంటుంది. సరైన సమయం కోసం వేచి చూసే ధోరణి కనిపిస్తుంది.. ప్రస్తుతం 14 నెలలు పూర్తి చేసుకున్న భువనగిరి అసెంబ్లీ రాజకీయాల్లో ఇదే ధోరణి కనిపిస్తుంది. అధికారికంగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అధికార పార్టీ వివిధ పథకాలతో , వర్గాల వారి ప్రయోజ నాలతో ముందుకు సాగుతుండగా , మిగతా పార్టీలు నియోజకవర్గంలో తమ భవిష్యత్తును లిఖించుకునే పనిలో పడ్డారు. సరైన సమయం కోసం వేచి చూసే ధోరణిలో పోటాపోటీగా ముందుకు సాగుతున్నారు. ఒక్కసారి 14 నెలల రాజకీయ ప్రస్థానంలో ఆయా పార్టీల అడుగులు , సాధించిన విజయాలను ఒక్కసారి నెమరు వేసుకుంటే. అధికారంలోకి వచ్చిన 14 నెలల్లో మొదట వడివడిగా అడుగులు వేసిన కాంగ్రెస్ ప్రస్తుతం గేరు మార్చి స్పీడు పెంచింది. తొలి దశ నుంచే భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిత్యం జనాలలో ఉంటూ వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు సేకరిస్తూ కనిపించినప్పటికీ పార్టీ పరమైన ఇబ్బందులు ఆయనను కూడా ఇబ్బంది పెట్టాయి. అయితే తొలి దశలో మహిళలకు ఉచిత బస్సు ద్వారా ఒక అడుగు ముందుకు వేసిన కాంగ్రెస్ సన్న బియ్యం పంపిణీ ద్వారా మరో అడుగు ముందుకు వేసి జనాల్లో తనదైన ముద్ర వేసింది. గత 14 నెలలలో ఎమ్మెల్యే కుంభం అన్ని వర్గాల ఆదరణను చురగొన్నారు. పైన ఉన్న మూడు పార్టీలను పక్కన పెడితే మిగతా పార్టీలన్నీ ఇక్కడ అంతంత మాత్రమే. ఆ పార్టీలలోని నాయకులు అతిథినటుల్లా అప్పుడప్పుడు వివిధ కార్యక్రమాలలో మెరుస్తుంటారు. కొన్ని పార్టీలు కాంగ్రెస్ కు మద్దతుగా ఉండగా , ఇక్కడ ఎమ్మెల్యే కుంభం అనిల్ కు , మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి , బిజెపి కాండేట్ మరికొన్ని పార్టీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు వంటివి జరిగినప్పుడు పోరాటాలు చేస్తుంటాయి. సిపిఎం , సిపిఐ , బిఎస్పి వంటి పార్టీల నేతలు కొంత మేరకు చురుకుగా కనిపించినా నేతలు , కార్యకర్తల సంఖ్య తక్కువగా ఉండడంతో మిగతా పార్టీలను శాసించే స్థాయిలో ఆయా పార్టీలు లేకపోవడం గమనార్హం. అయితే ప్రజా సమస్యలపై పోరాడడంలో ఈ పార్టీలు ముందు ఉండడం గొప్ప విశేషం.

## రైతులకు అదనపు రుణాలు అవసరం..



**- మంజూరుకు ఒప్పుకున్న బ్యాంకర్లు...**
**హుజూరాబాద్, ఏప్రిల్ 19 ( మన వార్త ప్రతినిధి):**
బ్యాంకుల నుంచి పంట రుణాలకు అదనంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉందని, రైతులు రుణ దరఖాస్తులు చేసుకోవాలని హుజురాబాద్ మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ పి.బి.కిరణ్ కుమార్ సూచించారు. అర్హులైన రైతులందరూ ప్రైవేటు అప్పులు తీర్చుకోవడానికి రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సైతం ఒప్పుకున్నారని వెల్లడించారు. న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్, జిల్లా న్యాయ సేవ సంస్థ, కరీంనగర్ వారి ఆదేశానుసారం మండల న్యాయ సేవ కమిటీ, చైర్మన్, హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో హుజురాబాద్ కోర్ట్ ఆవరణలో రైతు రక్షణ సమితి, వ్యవసాయ అధికారుల సహకారంతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్న నేపథ్యంలో వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ హైకోర్టులో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి రావు ప్రజా ప్రయోజన వాజ్యం వేశారు. దానికి సంబంధించి మండల న్యాయ సేవ కమిటీ, హుజురాబాద్ కోర్ట్ ఆవరణలో మీటింగ్ ఏర్పాటు చేశారు. తెలంగాణ రైతు రక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేటు అప్పుల బాధతో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హుజూరాబాద్ ఏడీఏ సునీత, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ మానకొండూరు, వివిధ బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం..



**హుజురాబాద్, ఏప్రిల్ 19 (మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హై స్కూల్) ఆవరణలోని ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మాడుగుల ఫ్రాన్సిస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, స్థానిక పాత్రికేయుడు కేసరి. మధుకర్ రావు, పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి మాడుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ క్రమశిక్షణ తో పాటు సక్రమమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని చక్కటి విద్యతో విద్యావంతులు కావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘన ఈ పాఠశాలలో పనిచేయడం విద్యార్థుల అదృష్టమని, అలాగే మేఘన కూడా మంచి విద్యాబోధనతో, అంకుటీత దీక్షతో నాణ్యమైన విద్యను నాలుగో తరగతి, కొత్తగా ఐదో తరగతి విద్యార్థులకు బోధించిందని ,ఇంకా విద్యాబోధన చేస్తూ, వృత్తిలో మేఘన రాణించాలని, అంచెలంచెలుగా ఆమె ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు. మరో అతిథి అయిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు అయినా కుమారి శనిగరపు మేఘన ఈ పాఠశాలలో కొత్తగా ఉద్యోగంలో చేరి ఒక కొత్త ఆలోచనతోటి ఐదవ తరగతి పిల్లలు పరీక్షలు రాసిన తర్వాత వారు మళ్ళీ ఆరో తరగతి చదవాలి కాబట్టి ఐదవ తరగతి విద్యార్థులకు పాఠశాల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయురాలు మేఘనను కొనియాడారు. ఇంకా మేఘన సరికొత్త కార్యక్రమాలు, కొత్త విషయాలతో భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేయాలని పాఠశాల అభివృద్ధికి, సరైన విద్యను విద్యార్థులకు అందించడం కోసం మా యొక్క సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మేఘన మొదటి పోస్టింగ్ హుజురాబాద్ ప్రాథమిక పాఠశాలకు కావడం చాలా సంతోషమని వేల్పుల రత్నం తెలిపారు. ఈ పాఠశాలలో 5వ తరగతి చదివిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్ చేసి విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కల్వరి చెర్చి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..



**హుజూరాబాద్, ఏప్రిల్ 19( మన వార్త ప్రతినిధి):**
హుజూరాబాద్ మండలము లోని రంగాపూర్ కల్వరి చెర్చి లో చర్చి ఫాదర్ రెవ. డాక్టర్ పి.ఆర్. నెల్సన్ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. యేసు మరణించిన రోజును ప్రపంచమంతా గుడ్ ఫ్రైడే ఆరాదనలు జరుపుకుంటారు. ఈ వేడుకల్లో యేసు సిలువపై పలికిన 7 మాటలను సంఘ సభ్యులు బోదిస్తారు. బండ ప్రియాంక, బండ మాధవి,బొడ్డు హర్షవర్ధన్,బండ స్నేహ,శనిగరపు ప్రవీణ,తిరుగమల్ల కవిత,కూచన విష్ణువర్ధన్ లు బోదించారు. 40 రోజుల ఉపవాసం దినముల దీక్ష విరమణ లో భాగంగా మాడుగుల ఆశీర్వాద%శీ% స్నేహితుడు సురేష్ సుజాత దంపతులు ఫ్రూట్స్ ను, నెల్సన్ పాస్టర్ కుటుంబం నుండి ఎగ్ పప్స్, బండ రమేష్ మాధవి దంపతుల నుండి జ్యూస్ ను సంఘ సభ్యులందరికి అందించారు. ఫాదర్ నెల్సన్ గుడ్ ఫ్రైడే ప్రత్యేక సందేశాన్ని అందించారు. సంఘ క్వయర్ పాటలతో సంఘసభ్యులు కన్నీటితో క్రీస్తును ఆరాధించారు. ఫాథర్ దంపతులు అందరికి ప్రత్యేక ప్రార్తనలు చేశారు.

## భూ భారతిపై అవగాహన అవసరం..

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ...**



**ఇల్లంతకుంట ఏప్రిల్ 19 (మన వార్తా ప్రతినిధి):**
భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు అనుభవిస్తున్న ధరణి బాధలను భూ భారతి తీరుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధరణి చట్టంలోని లోపాలు,లొసుగుల వల్ల రైతులకు అన్యాయం జరిగిందని,ఏళ్లతరబడిగా రైతులు ధరణి బాధలు అనుభవించాస్తున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం వల్ల ధరణి బాధలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతుల బాధలు తీర్చేందుకే భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు. నిపుణుల సలహాలు,సూచనలు,సుదీర్ఘ సమీక్షల అనంతరమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వెల్లడించారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియోగం చేసుకొని భూహక్కులు పొందాలని ఆయన కోరారు. ఈ విషయంలో అవసరమైన రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని ఆయన వివరించారు. భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు కోసం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ధరణిలో దొర్లిన తప్పులను ఇప్పుడు సవరించుకునేందుకు అవకాశం లభిందన్నారు. రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చెయడానికి ముందు భూముల సర్వే ఉంటుందని,పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని,భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు. మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఇంటి స్థలాలకు,ఆబాది,వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం,భూదాన్,అసైన్డ్, ఎండోమెంట్,వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి కి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి,తహసిల్దార్ ఫారూక్, అధికారులు సిబ్బంది, రైతులు,ప్రజలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలంతా ఐక్యంగా పోరాడితేనే బీసీ బిల్లు సాధ్యం..

**భూపాలపల్లి,ఏప్రిల్ 19( మన వార్త ప్రతినిధి):**కులాలకతీతంగా, పార్టీలకతీతంగా బీసీలంతా ఏకమై ఐక్యంగా పోరాడితేనే పార్లమెంటులో బీసీ బిల్లు సాధ్యమవుతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించి, 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడుక్కుంటే వచ్చేది బిచ్చం, పోరాడితే సాధించుకునేది మన వాటా అని అన్నారు. బీసీలు ఉవ్వెత్తున ఉద్యమాలు చేసినప్పుడే రాజ్యాధికారం సాధించుకుంటామన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉన్నప్పుడే బీసీ బిల్లుకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీల పక్షపాతేనన్నారు. దేశంలో బీసీ వాదం బలంగా ఉందని, బీసీలు అగ్గిరాల్చితే అందరూ భయపడతారన్నారు. తమిళనాడులో దివంగత జయలలిత మాదిరిగా మనం కూడా మిలిటెంట్ పోరాటాలు చేయాలన్నారు. రాజ్యాంగ స్వరూపాన్ని మార్చైన మన రిజర్వేషన్లను సాధించుకోవాలని, బీసీ బిల్లు కోసం పార్లమెంట్ సభ్యులతో చర్చించాలని, బీసీలు అంటే ఓట్లు వేసే యంత్రాలు, పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగా మిగలవద్దన్నారు. బీసీలు బిచ్చగాళ్లు కాదు రాజ్యాధికారం వైపు ప్రయణించే బ్రిలియంట్ క్యాస్ట్ అని తెలిపారు.